# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 11.09.2025 | 24 క్యారెట్లు 11,052.00 | కిలో వెండి 1,39,900 | 28 °C | సంపుటి:3 | సంచిక:254

www.vishalabharati.com


## ఒకే రోజు ఆరుగురు మృతి



2 లో



ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా

# బీజేపీ ఎందుకు పిలుస్తుంది రాజాసింగ్!

- పదవి రాజీనామా అంశంపై మాట్లాడారు
- కిషన్ రెడ్డి రాజీనామా చేయాలి
- తర్వాత నేను రాజీనామా చేస్తా
- యోగి ఆధిత్యానాథ్ ఆశీర్వాదం ఉంది
- పెద్దలు పిలిస్తే వెళ్లి మాట్లాడతాను
- పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధం

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా అంశంపై మాట్లాడారు. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే తానూ రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. దీనికి ప్లానింగ్ అంత కిషన్ రెడ్డి చేశారని ఆరోపించారు. తాను ఎప్పుడూ విమర్శలు చేయలేదని చెప్పారు.. కేంద్ర పెద్దల ఆశీర్వాదం, యోగి ఆధిత్యానాథ్ ఆశీర్వాదం తనకు ఉందన్నారు. గోషామహాల్‌లో ఎవరికి పార్టీ పదవి ఇచ్చారని ప్రశ్నించారు. ఇవాళ కూడా నా బీజేపీనే రేపు కూడా నా బీజేపీ నే అన్నారు..

2 లో



# రక్షణ శాఖభూములను రాష్ట్రానికి బదిలీ

- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- కేంద్ర రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ
- గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌పై వివరణ
- 98.20 ఎకరాల భూమి కేటాయించాలి
- విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్
- ట్రాఫిక్‌ను తగ్గించడానికి స్కైవేలు
- మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఆయన అధికారిక నివాసంలో సమావేశమయ్యారు. మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం

2 లో

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఫలితాలపై హైకోర్టు కీలక తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. గ్రూప్ 1 మెయిన్స్‌కు సంబంధించి గతంలో జారీ చేసిన మార్కులను, జనరల్ ర్యాకింగ్ లిస్ట్‌ను రద్దు చేసింది. మెయిన్స్‌కు హాజరైన అభ్యర్థులందరి సమాధాన పత్రాలను నిబంధనల ప్రకారం తిరిగి మూల్యాంకనం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పందించారు. ఎక్స్

మిగతా 2 లో



# విద్యార్థుల జీవితాలతో రేవంత్ చెలగాటం

- గ్రూప్-1 పరీక్షలపై హైకోర్టు తీర్పు
- దీనిపై కవిత స్పందించారు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు
- అర్హులకు న్యాయం చేయాలి
- మళ్లీ పరీక్షలు నిర్వహించాలి
- బడుగు బలహీన వర్గాలకు అన్యాయం

# సన్న బియ్యం.. వయా నల్లబజార్

- బియ్యం మారినా డీలర్ల తీరు మారలేదు
- ఉచిత సన్న బియ్యం నగదు దందా
- సాక్షాత్తు రాష్ట్ర రాజధాని హైదరాబాద్
- బియ్యం కోటాను డీలర్లకు అప్పగింత
- నగదు పుచ్చుకుంటున్న కార్డు దారులు
- రేషన్ డీలర్లు చేతివాటం ప్రదర్శన
- నిర్లక్ష్యంగా పౌరసరఫరాల శాఖ



విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఇది రేషన్ బియ్యం కథ.. బియ్యం మారినా డీలర్ల తీరు మారలేదు. అదే చేతివాటం.. అదే తప్పుదారి.. సాక్షాత్తు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న 'ఉచిత సన్న బియ్యం'నగదు దందా బాహాటంగా కొనసాగుతోంది. ఆహార భద్రత (రేషన్) కార్డుదారులు సన్న బియ్యంపై కూడా

మిగతా 2 లో



విశాలభారతి, స్టేట్ బ్యూరో: తమ పార్టీకి ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు ఆపేస్తామంటూ ప్రజలను కాంగ్రెస్ బెదిరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్

మిగతా 2 లో

# రేవంత్ రెడ్డి అహంకారాన్ని బొందపెట్టాలి

- జూబ్లీహిల్స్ ఎన్నికపై బీఆర్ఎస్ సమావేశం
- ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు
- ఓటర్లను కాంగ్రెస్ బెదిరిస్తోంది
- పథకాలు ఆపేస్తామంటూ ప్రలోభాలు
- ఉపఎన్నికలకు అవినీతి సొమ్ము
- రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు
- ఒక్క మంచి పని కూడా చేయలేదు
- ఎన్నికల్లో గెలిచేందుకు అడ్డదారులు

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం
11.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఎస్ఐని సన్మానించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు

**ఆర్మూర్, విశాలభారతి:**
వినాయక చవితి నిమజ్జనం ప్రశాంతంగా జరిగినందుకు నందిపేట్ శ్యామ్ రాజ్ ను మంగళవారం హ్యూమన్ రైట్స్ సభ్యులు శాలువాతో సత్కరించారు. శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అహర్నిశలు కృషి చేశారని హ్యూమన్ రైట్స్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెగరి సంజీవ్, గజీబింకర్ నరేష్,రాజు పాల్గొన్నారు.



# బీజేపీ ఎందుకు పిలుస్తుంది రాజాసింగ్!

పెద్దలు పిలిస్తే వెళ్తా.. ఇక్కడ ఉన్న అన్ని విషయాలు చెబుతా అని ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. బీజేపీ తప్పు చేసినప్పుడల్లా తాను మాట్లాడుతూనే ఉంటానని చెప్పారు. రబ్బర్ స్టాంప్ గా మారొద్దని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుకు సూచించారు. చివరగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎమ్మెల్యేగా రాజీనామా చేయనని ఏమీ పీక్కుంటారు పిక్కోండని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. రాజాసింగ్ వ్యాఖ్యలపై రాష్ట్ర బీజేపీలో చర్చ కొనసాగుతోంది. పార్టీ పెద్దలు ఈ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు.

బీజేపీ పెద్దలు పిలిస్తే పరుగెత్తుకుంటూ వెళ్లి ఆ పార్టీలో చేరిపోతానని రాజాసింగ్ అంటున్నారు. తనకు బీజేపీ మాత్రమే కరెక్ట్ అని ఆయన చెప్పుకుంటున్నారు. తనకు తానే .. ఆరోపణలు చేసి రాజీనామా చేసిన ఆయన %ా% ఇప్పుడు బీజేపీ హైకమాండ్ పిలిస్తే చాలని అనుకుంటున్నారు. పోనీ దాని కోసమైనా పద్దతిగా ఉంటున్నారా అంటే.. అలాంటిదేమీ లేదు. మళ్లీ బీజేపీ వ్యవహారాలను గెలుక్కుంటున్నారు.

బీజేపీ రాష్ట్ర కమిటీని రామచంద్రరావు ప్రకటించారు. ఈ కమిటీ కిషన్ రెడ్డి వేసినట్లుగా ఉందని రాజాసింగ్ మండిపడ్డారు. ఈ కమిటీతోనే పార్టీ అధికారంలోకి వస్తే తాను రాజకీయ సన్యాసం చేస్తానని కూడా సవాల్ చేశారు. అసలు బీజేపీకి రాజీనామా చేసిన తర్వాత ఆ పార్టీ వ్యవహారాలపై ఎందుకు కామెంట్ చేస్తున్నారన్నది ప్రధానమైన ప్రశ్న. ఆయన రాజీనామా చేయకుండా ఉన్నట్లయితే.. ఇలా మాట్లాడే మాటలకు కాస్త విలువ ఉండేది. కానీ ఇప్పుడు అసలు ఉండదు.

అనర్హతా వేటు వేయించాలని బీజేపీ అనుకోవడం లేదు. ఆయన స్వయంగా రాజీనామా చేశారు కాబట్టి బీజేపీ ఫిర్యాదు చేస్తే అనర్హతా వేటు పడుతుంది. బీజేపీకి రాజీనామా చేసి బీజేపీ విషయాలు మాట్లాడుతున్నారని.. ఆయన పదవికి రాజీనామా చేయాలని కొంత మంది డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన రాజీనామాపైనా స్పందించారు. కిషన్ రెడ్డి కూడా రాజీనామా చేస్తే తాను కూడా రాజీనామా చేస్తానని



చెప్పుకొచ్చారు. అసలు కిషన్ రెడ్డితో రాజాసింగ్ ఎందుకు పోటీ పడుతున్నారో కానీ.. పార్టీకి రాజీనామా చేసినా.. బీజేపీ గురించి మాట్లాడుతూనే ఉంటానని ఆయన అంటున్నారు. ఇలా అయితే రేపు ఎప్పుడైనా రాజాసింగ్ ను పార్టీలోకి మళ్లీ పిలుద్దామని అనుకున్నా.. పిలవరు.. ఆగిపోతారు. రాజాసింగ్ భవిష్యత్ లో జరిగే నష్టాన్ని అంచనా వేయలేకపోతున్నారు.

# రేవంత్ రెడ్డి అహంకారాన్ని బొందపెట్టాలి

**(మొదటి పేజీ తరువాయి)**

- జూబ్లీహిల్స్ ఎన్నికపై బీఆర్ఎస్ సమావేశం
- ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు
- ఓటర్లను కాంగ్రెస్ బెదిరిస్తోంది
- పథకాలు ఆపేస్తామంటూ ప్రలోభాలు
- ఉపఎన్నికలకు అవినీతి సొమ్ము
- రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు
- ఒక్క మంచి పని కూడా చేయలేదు
- ఎన్నికల్లో గెలిచేందుకు అడ్డదారులు

నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు కేటీఆర్. హైడ్రా పేరుతో బిల్డర్ల దగ్గర దోచుకున్న అవినీతి సొమ్మును ఉపఎన్నికలో పంచి గెలవడానికి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ప్రజలకు ఒక్క మంచి పని కూడా చేయని రేవంత్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఎలాగైనా గెలిచేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని మాట్లాడారు.

'ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తమ అసమర్థతను అప్పులపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు తీవ్రంగా ద్వేషిస్తున్నారు. ఇటీవల గణేష్ నిమజ్జనానికి వెళ్లిన సీఎం రేవంత్‌ను ప్రజలు ఏ మాత్రం పట్టించుకోలేదు. ప్రభుత్వంతో ప్రజలు డిస్‌కనెక్ట్ అయ్యారనడానికి అదే నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేనా? కాంగ్రెస్‌లో చేరలేదన్న అక్కసుతో బీఆర్ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చివేస్తే ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. హైడ్రా తన ఇల్లు కూలగొడుతుందన్న భయంతో కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ప్రాణాలు తీసుకుంది.' అని కేటీఆర్ అన్నారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే మీ ఇండ్లను కూలగొట్టేందుకు ప్రభుత్వానికి లైసెన్స్ ఇచ్చినట్టే అని హెచ్చరించారు కేటీఆర్. డబ్బున్న పెద్దల జోలికి హైడ్రా పోదన్న కేటీఆర్, దుర్గం చెరువులో అక్రమంగా ఇల్లు కట్టుకున్న రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చే దమ్ముందా అని ప్రశ్నించారు. అధికారం ఉందన్న అహంకారంతో పేదలను కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. కారు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్, రేవంత్ రెడ్డి అహంకారాన్ని బొందపెట్టాలని అన్నారు.

ప్రధాని మోదీని పెద్దన్నలా భావించి ఆయన మార్గదర్శనంలో నడుస్తున్న బీజేపీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న సత్యాన్ని మైనార్టీలు ఇప్పటికైనా గుర్తించాలని కేటీఆర్ కోరారు.

రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించే బీజేపీ, మోదీ, సీబీఐ లాంటి అంశాల్లో కాంగ్రెస్ భావజాలానికి వ్యతిరేకంగా రేవంత్ పనిచేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్‌కు ఓటేస్తే నరేంద్ర మోదీకి, బీజేపీకి



వేసినట్టే అన్నారు. గడిచిన పదేళ్లలో మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ విమర్శించారు. చరిత్రలో తొలిసారి మైనార్టీ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసిందన్నారు. షాదీ ముబారక్, మైనార్టీ గురుకుల పాఠశాలలు వంటి సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసిందని చెప్పారు.

రాజకీయ నాయకుల జీవితాలు బయటకి కనిపించేలా ఉండవన్న విషయం గోపినాథ్ కుటుంబాన్ని చూస్తే అర్థమవుతుందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఏ ఒక్కరికి కష్టమొచ్చినా ఆదుకుని ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేసిన గోపినాథ్ కుటుంబానికి జూబ్లీహిల్స్ ప్రజలు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పరిస్థితి మెరుగ్గా ఉందని పలు సర్వేలు చెబుతున్నాయన్నారు. కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేసి బంపర్ మెజార్టీ కోసం కృషి చేయాలని సూచించారు.

'గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలోని అన్ని సీట్లను గెలిపించి ప్రజలు బీఆర్ఎస్‌కు అండగా నిలిచారు. అదే స్ఫూర్తితో జూబ్లీహిల్స్ ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపించుకుని, హైదరాబాద్ గులాబీ అడ్డా అన్న సందేశాన్ని దేశానికి ఇవ్వాలి. ఈ నెల 14వ తేదీలోపు ప్రతి ఇంటికి వెళ్లి గోపినాథ్ చేసిన పనులు, సేవలను ఓటర్లకు గుర్తుచేయాలి. బీఆర్ఎస్ అభిమానులు, సానుభూతిపరుల ఓట్లు గల్లంతైతే వెంటనే నమోదు చేయాలి. యుద్ధంలా పోరాడితేనే విజయం సాధ్యమవుతుంది.' అని కేటీఆర్ అన్నారు.

## రక్షణ శాఖభూములను రాష్ట్రానికి బదిలీ

**(మొదటి పేజీ తరువాయి)**
వివరించారు. ఈ రెండు నదుల సంగమ స్థలిలో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడతామని.. ఇందుకు అక్కడ ఉన్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు ,ల్యాండ్ స్కేప్, ఘాట్లు, శాంతి విగ్రహం మ్యూజియం నిర్మిస్తామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు.

మరోవైపు తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీ క్రమంగా పెరుగుతోందని... ఈ నేపథ్యంలో ట్రాఫిక్‌ను తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని సీఎం వివరించారు. అయితే ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని..దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇకపోతే హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే రాజీవ్ రహదారి విస్తరణకు సైతం సహకరించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ రహదారిలో ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరం అవుతుందని దాన్ని రాష్ట్రానికి బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రాజీవ్ రహదారి విస్తరణ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అలాగే తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఇకపోతే కేంద్రరక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో రేవంత్ చెలగాటం

**(మొదటి పేజీ తరువాయి)**
వేదికగా ఆసక్తికరమైన ట్వీట్ చేశారు.'కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని లోపాలతో గ్రూప్ - 1 పరీక్షలు నిర్వహించిందో హైకోర్టు తీర్పు స్పష్టం చేస్తోంది. గ్రూప్ - 1 మెయిన్స్ ఫలితాలను తెలంగాణ హైకోర్టు రద్దు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు.'అని కవిత అభిప్రాయపడ్డారు. 'కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల జీవితాలతో ఎంతగా చెలగాటం ఆడుతుందో గ్రూప్ - 1 ఫలితాలను హైకోర్టు నిలుపుదల చేయడంతోనే రూఢీ అయ్యింది. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ నుంచి మళ్లీ పరీక్షలు నిర్వహించి అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేసే జీవో 29 ని రద్దు చేయాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.

ఇకపోతే తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. గ్రూప్ 1 మెయిన్స్‌కు సంబంధించి గతంలో జారీ చేసిన మార్కులను, జనరల్ ర్యాకింగ్ లిస్ట్‌ను రద్దు చేసింది. మెయిన్స్‌కు హాజరైన అభ్యర్థులందరి సమాధాన పత్రాలను నిబంధనల ప్రకారం తిరిగి మూల్యాంకనం చేయాలని, దాని ఆధారంగానే ఫలితాలను ప్రకటించాలని తెలిపింది. 8 నెలల్లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొంది. లేనిపక్షంలో ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారందరికీ మళ్ళీ మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇస్తామని తెలిపింది. ఇదిలా ఉంటే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 563 పోస్టుల భర్తీకి గ్రూప్ 1 నోటిఫికేషన్ జారీ చేసింది. గతేడాది అక్టోబర్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించి... ఈ ఏడాది మార్చిలో ఫలితాలను వెల్లడించింది.ఆ తర్వాత గ్రూప్%-%1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ప్రాథమిక జాబితాను విడుదల చేసి, ధ్రువ పత్రాల పరిశీలన చేపట్టింది. అయితే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణను సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. అందువల్ల పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ పలువురు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇందుకు సంబంధించిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్ రావు విచారణ జరిపారు.



## జర్నలిస్టుల సమస్యల సాధనకై నిరంతర పోరాటం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతుందని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. సైదులు, జిల్లా 3వ మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మన్ సీహెచ్. సురేష్ స్పష్టం చేశారు.ఎల్బీనగర్ నియోజకవర్గ టిడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నికల సందర్భంగా బుధవారం వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఐక్యతతో ముందుకు సాగాలని, సమస్యల పరిష్కారం కోసం పోరాట పంథానే మార్గమని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లలో %-% గుర్తింపు కార్డుల జారీ సులభతరం చేయడం,ఆరోగ్య కార్డులు, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడం,ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన లేదా గాయపడిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం,నిరుపేద జర్నలిస్టుల కోసం గృహ వసతి, పెన్షన్ పథకాలు అమలు చేయడం, విధి నిర్వహణలో జర్నలిస్టుల భద్రతకు చట్టబద్ధ రక్షణ కల్పించడం వంటి అంశాల సాధనకై టిడబ్ల్యూజేఎఫ్ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని నాయకులు హామీ ఇచ్చారు. తదనంతరం టిడబ్ల్యూజేఎఫ్ ఎల్బీనగర్ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్, విశాలభారతి:**
తెలంగాణ తల్లి వీర నారి సాయిధ రైతాంగ పోరాట యోధురాలు,సబ్బండ వర్గాల మేల్కొల్పు గాత్రం-చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగింపు గా 10 సెప్టెంబర్ బుధవారం చాకలి ఐలమ్మ గారి 40వ వర్ధంతి సందర్భంగా చండూరు మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర చాకలి ఐలమ్మ సంఘం.ఫౌండర్ చైర్మన్ రచయిత ఐదారి కలం నాగిళ్ళ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసినటువంటి వీరనారి చాకలి ఐలమ్మ త్యాగం మహోన్నతమైందని ఈ దేశ భూసంస్కరణలు తీసుకురావడంలో స్ఫూర్తిగా నిలిచినటువంటి చాకలి ఐలమ్మ నేటికి,రేపటికి ముందు తరాలకు స్ఫూర్తిగా నిలిచిందని. తెలంగాణ రాష్ట్ర రాజధాని ట్యాంక్ బండ్ పై 100 అడుగుల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చెయాలి అని డిమాండ్ చేశారు. గత 2006 నుండి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు నడుస్తున్నటువంటి సంఘం చాకలి ఐలమ్మ సంఘం చాకలి ఐల్లమ్మ పేరు యూనివర్సిటీకి పెట్టాలని కోరినటువంటి మొట్టమొదటి సంఘం అని చాకలి ఐలమ్మ జయంతులు వర్ధింతలు నిర్వహించాలని కోరడంలో ముందంజలో ఉందని ఈ రెండు నెరవేరాయని ఇంకా ఎన్నో డిమాండ్లతో కూడి ఉన్న చాకలి ఐలమ్మ సంఘం ఆమె స్ఫూర్తితో ముందుకెళ్లి నెరవేర్చే పదంలో ముందుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి చండూర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్స్ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ నలపరాజు సతీష్ ఐతరాజు మల్లేష్ బూతురాజు పాండు సంగెపు మల్లేష్ శ్రీశైలం నిరంజన్ నరేష్ రమేష్ శేఖర్ కారంగు గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు ఆరుగురు మృతి

- తెలంగాణలో విషాదం నెలకొంది
- ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు
- ఒకే రోజు వేర్వేరు చోట్ల పిడుగులు
- నిర్మల్, జోగులాంబ గద్వాల జిల్లాలు
- మరో మూడు రోజుల పాటు వర్షాలు
- వాతావరణ శాఖ హెచ్చరించింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో విషాదం నెలకొంది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలకు సెప్టెంబర్ 10న ఒకే రోజు వేర్వేరు చోట్ల పిడుగులు పడి ఆరుగురు చనిపోయారు. నిర్మల్ జిల్లాలో ముగ్గురు, జోగులాంబ గద్వాల జిల్లాలో ముగ్గురు మృతి చెందారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం గుమ్మేన ఏంగ్లాపూర్ మారుమూల గ్రామానికి చెందిన భార్యాభర్తలు అలకుంట ఎల్లయ్య, ఎల్లవ్వ మరో వ్యక్తి బండారు వెంకటి గ్రామ సమీపంలోని వ్యవసాయ పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా పిడుగు పడటంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.

జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం భూంపురం గ్రామంలో పొలంలో పొలం పనులు చేసుకుంటుండగా పిడుగు పాటుకు ముగ్గురు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక యువకుడు ఉన్నారు. మృతులు భూంపురం గ్రామానికి చెందిన పార్వతమ్మ (22) సర్వేస్ (20), సౌభాగ్య (40)ఉన్నారు. గాయాలైన వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు స్థానికులు. మృతుల కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నారు. ముగ్గురు చనిపోవడంతో ఆ గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

తెలంగాణలో మరో మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరో మూడు గంటల పాటు భారీ వర్షాలు పడతాయని చెప్పింది. జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాలు, మెదక్, ములుగు, నిర్మల్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్ధిపేట, సూర్యాపేట, వనపర్తి, వరంగల్ హన్మకొండ, యాదాద్రి మవనగిరి, జిల్లాలలో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ.

## సన్న బియ్యం.. వయా నల్లబజార్

**(మొదటి పేజీ తరువాయి)**
అనాసక్తి కనబర్చడం డీలర్లకు కలిసివస్తోంది. కొందరు కార్డుదారులు ఈ-పాస్ యంత్రంపై బయోమెట్రిక్ (వేలిముద్ర) పెట్టి నెలవారీ బియ్యం కోటాను డీల్లకు అప్పగించి నగదు పుచ్చుకోవడం, డీలర్లు కూడా కిలో ఒక్కంటికి రూ.12ల చొప్పున లెక్క కట్టి నగదు అందించడం సర్వసాధారణమైంది.

**సన్నబియ్యంపై కూడా..**
పూట గడవని అత్యంత నిరుపేద కుటుంబాలు మినహా మిగతా కుటుంబాలు పీడీఎస్ బియ్యం వండుకొని తినడానికి పెద్దగా ఆసక్తి కనబర్చరు. మొన్నటి వరకు బియ్యం దొడ్డుగా, నాసిరకం, ముక్కి పోయి ఉండటం, వండి తిన్న తర్వాత జీర్ణం కాకపోవడం లాంటి కారణాలతో పెద్దగా ఆసక్తి కనబర్చేవారు కాదు. కొన్ని కుటుంబాలు మాత్రం రేషన్ బియ్యాన్ని కేవలం ఇడ్లీ, దశలు, పిండి వంటలకు వినియోగిస్తున్నారు. ప్రతినెలా ఉచితంగా అందుతుండటం, అవసరానికి మించి వస్తుండటంతో డీలర్లకు అప్పగిస్తూ వచ్చేవారు. తాజాగా సన్నబియ్యం పంపిణీ జరుగుతున్నా లబ్ధిదారులను డీలర్లు తప్పుదోవ పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**ఒక యూనిట్ బియ్యమే...**
కొందరు కార్డుదారులు తమ నెలవారీ కోటాలో ఒక యూనిట్ బియ్యమే తీసుకొని మిగతా యూనిట్ల కోటాను డీలర్ల వద్ద నగదు రూపంలో బదిలీ చేసుకుంటున్నారు. వాస్తవంగా ప్రభుత్వ చౌకధరల దుకాణాల్లో ఈ-పాస్ (బయోమెట్రిక్) అమలు కంటే ముందు రేషన్ డీలర్లు చేతివాటం ప్రదర్శించి డ్రా చేయని లబ్ధిదారుల సబ్సిడీ సరుకులు గుట్టుచప్పుడు కాకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకునేవారు. సంస్కరణలో భాగంగా ఈ- పాస్ అమలుతో లబ్ధిదారులు బయోమెట్రిక్, ఐరిస్, ఓటీపీ తప్పనిసరి కావడంతో డీలర్లు లబ్ధిదారుల ప్రమేయంతో చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు.

**పౌరసరఫరాల శాఖ అధికారుల నిర్లక్ష్యం**
పీడీఎస్ బియ్యం అక్రమ దందాకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. అడపాదడప విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీసుల దాడుల్లో పీడీఎస్ బియ్యం క్వింటాళ్ల కొద్దీ పట్టుబడుతోంది. స్పెషల్ డ్రైవ్ సమయంలో బియ్యం వ్యాపారులు ఎక్కడి దొంగలు అక్కడే గప్‌చుప్‌గా.. మౌనం దాల్చుతున్నారు. అ తర్వాత తిరిగి దందాను కొనసాగించడం సర్వసాధారణంగా మారింది.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం
11.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## గౌతమ్ రావుకు శుభాకాంక్షలు



**సికింద్రాబాద్, విశాలభారతి:**
భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శిగా నిరుతులైన ఎన్ గౌతమ్ రావు ని బుధవారం నగర కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రవి ప్రసాద్ గౌడ్ కలిసి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనకట్ల హరి, అధికార ప్రతినిధి ప్రభు గుప్తా కలిసిన వారిలో ఉన్నారు.



## పండ్ల మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**
బుధవారం తెల్లవారుజామున 4:30 గంటలకు బాటసింగారం పండ్ల మార్కెట్‌ను గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. మార్కెట్‌కు వచ్చే వివిధ రకాల పండ్ల దిగుమతులను, వాటికి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్, మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీల సమస్యలు, వర్తకుల ఇబ్బందులు తెలుసుకొని వారి సలహాలు, సూచనలు స్వీకరించినట్లు తెలిపారు. రాష్ట్రంతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా పండ్లు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సి. హెచ్. భాస్కర చారి, మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈ తరం యువతకు ఆదర్శం చాకలి ఐలమ్మ

**ఎల్బీనగర్, విశాలభారతి:**
ఎల్.బి నగర్,చింతలకుంటలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద 40వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ తో కలిసి GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ శ్రీ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో ఒక గౌరవనీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతన బాధ్యతలు చేపట్టిన మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.రైతాంగంపై జరిగిన అన్యాయాలకు, జమీందారీ అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తి పోరాడిన ఒక సాధారణ మహిళ ఎలా ప్రజలకి ప్రేరణగా మారగలదో ఐలమ్మ జీవితమే నిదర్శనమని చెప్పారు.ఆమె త్యాగాలు, పోరాటం ఈ తరం యువతకు,ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు,డివిజన్ల అధ్యక్షులు, మోర్చాలా అధ్యక్షులు మరయు కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓరుగల్లు ముద్దుబిడ్డ, ఉద్యమాలకు శాశ్వత స్ఫూర్తి

**వలిగొండ, విశాలభారతి:**
రైతాంగ పోరాటాలకు చిరస్మరణీయ ప్రతీకగా నిలిచిన దళిత జ్యోతి సాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు వలిగొండలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తూ.. సాకలి ఐలమ్మ పోరాటం కేవలం భూమి కోసం సాగింది కాదు. అది దాస్యానికి వ్యతిరేకంగా, దళిత%-%బహుజనుల హక్కుల కోసం, పల్లెల ఆత్మగౌరవం కోసం సాగిన మహోన్నత ఉద్యమం. 1946లో భూమి హక్కుల కోసం ఆమె చేసిన ధైర్యవంతమైన పోరాటం ఈ రోజుకీ మనందరికీ మార్గదర్శకం. ఐలమ్మ ఒక మహిళ మాత్రమే కాదు, ఒక శక్తి, ఒక ఉద్యమం, ఒక ధైర్యసింధువుగా నిలిచారు" అని ఎమ్మెల్యే అన్నారు.



## ఎస్ ప్రిన్స్ మెడికల్ హాల్ ప్రారంభం

**వలిగొండ, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ప్రజలకు సులభంగా ఔషధాలు అందుబాటులో ఉండేలా ఎస్ ప్రిన్స్ మెడికల్ హాల్ను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ సౌకర్యాలు చాలా అవసరం. ప్రజలు చిన్న పెద్ద వ్యాధులకి పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే అవసరమైన మందులు పొందేలా ఈ మెడికల్ హాల్ ఉపయోగపడుతుంది. వైద్యరంగం ప్రజల ఆరోగ్యానికి పునాది. ఇలాంటి మెడికల్ షాపులు గ్రామీణ ఆరోగ్యానికి మరింత సహకారం అందిస్తాయి" అని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుండాల సత్యనారాయణ, గుండాల మల్లేశం, గుండాల వెంకటేశం, గుండాల శ్రీను, గుండాల శ్రీనివాస్, గుండాల సాయిరాం, గుండాల లావణ్య, గంధ మల్ల గోపాల్, గంధ మల్ల దానయ్య, గంధ మల్ల నరసింహ, గంధ మల్ల బ్రహ్మయ్య, బొడిగె సాయిలు ఉన్నారు.




## జోనల్ కమీషనర్‌కి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్

**కాప్రా, విశాలభారతి:**
మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు సంబంధించి వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎల్ బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ వినతి పత్రంలో డివిజన్ సంబంధించి కృష్ణానగర్ కాలనీ సీనియర్ సిటిజన్ బిల్డింగ్ నిర్మాణం, రాజీవ్ నగర్ యూత్ బిల్డింగ్ నిర్మాణం, కైలాసగిరి 30 ఫీట్ రోడ్డు నిర్మాణం మరియు లక్ష్మీ నగర్ కాలనీ స్మశాన వాటిక మరియు నోమ కళ్యాణమండపం పక్కనే ఉన్న గౌడ మరియు ఎస్సీ స్మశానవాటికలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని స్మశాన వాటికల ప్రహరీని పెంచుతూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

## చెల్లని ఓటు వేసిన ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలి



**తొర్రూరు, విశాలభారతి:**
మన దేశంలో మంగళవారం జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో చెల్లని ఓటు వేసిన 15 మంది ఎంపీల పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేసి అనర్హులుగా ప్రకటించాలని సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తమ నియోజకవర్గాల్లోని ప్రజా సమస్యలపై పార్లమెంటులో విశేషంగా చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలంటే జాతీయ అంతర్జాతీయ విషయాలపై ఎంపీలకు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అలాంటిది తమ ప్రాథమిక హక్కు అయిన ఓటు వేయడంలో ఎన్నో ఏళ్లుగా అనుభవం ఉన్న ఎంపీలే చెల్లని ఓటు వేయడం క్షమించరాని అంశమని దుయ్యబట్టారు. ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో విధాలుగా ఓటర్లకు ఓటు వేయమని అడిగి ఓటు వేయించుకొని గెలిచి పార్లమెంటులో ఎంపీగా మాత్రం చెల్లని ఓటు వేయడం సిగ్గుచేటు అన్నారు. సరైన ఓటు వేసి కనీస అవగాహన లేకుండా చెల్లని ఓటు వేసిన 15 మంది ఎంపీలు పార్లమెంట్లో ఉండే అర్హత లేకుండా వారి సభ్యత్వానికి రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బాలల హక్కుల చట్టంపై అవగాహన



చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వంగ రవికుమార్

**దేవరుప్పుల, విశాలభారత:**
మండలం సింగరాజు పల్లి హై స్కూల్ ప్రాంగణం లో బాలల హక్కులు మరియు చట్టాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వంగ.రవికుమార్,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 , ఆధ్వర్యంలో నిర్వహించిన ' బాలల హక్కులు మరియు చట్టాలు పైన అవగాహన కార్యక్రమం లో భాగంగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం బాలలకు హక్కులను అనగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు మరియు అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ, మరియు బాధ్యతలు గురించి వివరించారు, హక్కులను భంగం కలిగినప్పుడు బాలలకు ఉన్న చట్టాలను ద్వారా రక్షణ పొందాలని చెప్పారు.మరియు బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా బాల్య వివాహాలు , బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలు, బాలల పై లైంగిక వేదింపులు మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వారిస్తూ వాటికి సంబంధించిన చట్టాలను పిల్లలకు వివరించడం జరిగింది అలాగే ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేసి సమాచారం అందియాల్సిందిగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రణయ్ అవినాష్ కుమార్, బాలల పరి రక్షణ విభాగం అధికారి, లావణ్య కేసు వర్కర్ , చైల్డ్ హెల్ప్ లైన్ - జనగాం, తరుణ్ కమ్యూనిటీ మొబిలైజర్- స్కోప్ ఎన్ జిఒ, సుచిత్ర ఆనంద్ హెడ్ మాస్టర్, పంచాయతీ సెక్రటరీ వెంకన్న , అంగన్వాడీ టీచర్స్ బాలలు పాలుగొన్నారు.

## భౌతిక దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రచ్చ.ఎల్లప్పు తండ్రి రచ్చ. మల్లయ్య (74) ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతు నేడు ఉదయం తుదిశ్వాస విడిచిన విదితమే వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు పల్లా. సుందర్ రాం రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగం పొందిన నాటి నుండి వారు విధులకు క్రమం తప్పకుండా కార్యాలయానికి వెళ్తూ దేవరుప్పుల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అటెండర్ గా పని చేస్తూ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎవరు వచ్చిన అధికారులకు ప్రజలకు మంచి సహాయ సాహకారాలు అందించారని కొనియాడారు. వారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత.రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల. నర్సింహులు,మాజీ వైస్ ఎంపీ పీ కత్తుల.విజయ్,మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, సీనియర్ నాయకులు కత్తుల సోమిరెడ్డి,కూతాటి నరసింహులు,మేకపోతుల రవి,నోముల వీరన్న,గడ్డం రాజు,వడ్లకొండ పద్మయ్య గౌడ్, తదితరులు ఉన్నారు.

## బీసీలు రాజకీయ లడాయికి సిద్ధం కావాలి



- దసరా లోపు రిజర్వేషన్ అమలు చేయకుంటే ఉద్యమిస్తాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

**తొర్రూరు, విశాలభారతి:**
బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధన కోసం బీసీలు రాజకీయ లడాయిలకు సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పార్టీలు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు నోటితో మద్దతు తెలుపుతూ నొసటితో వెక్కిరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ,ఎస్టీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఉన్నాయని, జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందన్నారు. పార్లమెంట్‌లో చట్టం చేసేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూనుకోవాలని, ప్రతిపక్షంలో ఉన్న ఇండియా కూటమి రిజర్వేషన్ల కోసం డిమాండ్ చేయాలని అన్నారు. 9 శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసినప్పుడు,60 శాతం జనాభా ఉన్న కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైరి రవికృష్ణ, కేయూ ప్రొఫెసర్ సంగిని మల్లేశ్వర్, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదగాని సోమయ్య,జిల్లా అధ్యక్షుడు గుండ గాని వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, జిల్లా యూత్ అధ్యక్షుడు బసనబోయిన మురళి యాదవ్, నాయకులు తాళ్లపల్లి బిక్షం గౌడ్, నిమ్మల వెంకన్న గౌడ్, బొమ్మన బోయిన వెంకన్న యాదవ్, లింగమూర్తి,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యం చేస్తున్నారు



**వలిగొండ, విశాలభారతి:**
మండల పరిషత్ కార్యాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండల అభివృద్ధి అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు పాల్గొనడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ప్రోటోకాల్ హక్కు లేకపోయినా కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ కార్యక్రమాల్లో జోక్యం చేసుకోవడం దుర్మార్గమైన చర్య అని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గతంలోనూ కళ్యాణలక్ష్మి చెక్కులు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీల్లోనూ కాంగ్రెస్ నాయకులు అనర్హులుగా ముందుకు వచ్చి కార్యక్రమాలు ప్రారంభించారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులను పక్కన పెట్టి కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ పథకాలపై ఆధిపత్యం చూపించే ప్రయత్నం చేస్తే ఇకపై సహించబోమని తుమ్మల వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సభ

**తిరుమలగిరి, విశాలాభారతి:**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా మండల రజక సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరి పట్టణంలోని పూలే అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐలమ్మ చిత్రపటానికి , వివిధ కులసంఘ నాయకులు, బీసీ సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, సామాజిక ఉద్యమ నాయకులు, రజక సంఘం నాయకులు కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమకారులు మాట్లాడుతూ నిరంకుశత్వానికి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బడుగు బలహీన వర్గాల నాయకురాలు చాకలి ఐలమ్మ భూస్వామ్య దోపిడీదారులు 1940 సంవత్సరంలో 45 ఎకరాల భూమిని దొరల చేతుల్లో పెట్టుకొని అణగారిన వర్గాల బడుగు బలహీన వర్గాల ప్రజలను అనేక రకాల పనుల కోసం వెట్టిచాకిరి చేయించుకునేవారు ఎవరైతే వారి యొక్క పనులకు రాకపోతే వారి మీద అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసేవారు చాకలి ఐలమ్మ ఎవరి దగ్గర పెట్టి చాకిరి చేయకుండా ఎవరి దగ్గర గులంగిరి చేయకుండా వ్యవసాయ భూమిని కౌలు తీసుకొని వ్యవసాయాం చేస్తుంటే దాని చూసి ఓర్వలేక చాకలి ఐలమ్మ పై భూస్వామ్య పెత్తందారులు యొక్క అనుచరులు ఐలమ్మ వ్యవసాయం చేస్తున్నటువంటి దగ్గరికి వచ్చి పంటను గడికి పంపించాలి లేకపోతే మీ యొక్క కుటుంబాన్ని మిమ్ములను ఇబ్బందులకు గురి చేస్తామని చెప్పి వారిని బెదిరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో, జడ్పీహెచ్ఎస్



ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాస్, సామాజిక తెలంగాణ మాహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్త గట్టు మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, సామాజిక ఉద్యమకారులు కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి ప్రవీణ్, కడెం లింగయ్య, గిలకత్తుల రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం
01.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## జనగాం రాజును పరామర్శించిన నల్ల శ్రీరామ్



**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం చిన్నమడూరు గ్రామానికి చెందిన జనగాం రాజు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ గారు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మొగుళ్ల హరీష్, వాసర్ల అశోక్, అనగాని తిరుమలేష్, పాల్గొని, బాధితునికి ధైర్యాన్ని అందించారు.

## 14 కోట్ల విలువైన గంజాయి పట్టివేత



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
శంషాబాద్ విమానాశ్రయ భద్రత అధికారులు బుధవారం రూ.14కోట్ల విలువైన గంజాయిని పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి నుంచి 13.9 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ రిజ్వీ గా భద్రత అధికారులు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి విలువ రూ.14 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్, గంజాయి రవాణా కట్టడికి ప్రయత్నిస్తున్నప్ప టికి రాష్ట్రంలో తరుచు గంజాయి, డ్రగ్స్ దందాలు వెలుగుచూస్తున్న తీరు సమస్య తీవ్రతను చాటుతుందంటున్నారు. నిపుణులు. ఇటీవల ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు హైదరాబాద్ లో రూ.12వేల కోట్ల డ్రగ్స్ పట్టుకోవడం చూస్తే రాష్ట్రంలో మరింత భద్రత పెంచే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## దొరలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ



**మునుగోడు, విశాలభారతి:**
చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ అన్నారు. బుధవారం మునుగోడు మండల సీపీఎం కార్యాలయంలో చాకలి ఐలమ్మ 40 వర్ధంతి సందర్భంగా. ఆమెవిగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి ఐలమ్మ ఆమె స్ఫూర్తితో ఈనాటి యువత ముందుండాలని వారు అన్నారు.

జమీందారు వ్యవస్థలో గ్రామాల్లో రైతులు ఎన్నో బాధలు అనుభవించేవారు ఐలమ్మ ఈ పరిస్థితిని ఎదుర్కొని రైతుల పక్షాన నిలిచారు. చాకిరిరద్దు చేయబడింది జమీందారులను గ్రామాల నుండి తరిమికొట్టా రు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎందరో ముస్లింలు నాయకులు మగ్గం మోహిని దున్ సోయాబుల్లాఖాన్ షేక్ బందగి తదితరులు నిజాం పాలనకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాడిన వారు ఈ రాష్ట్రంలో సాయిధ పోరాటాలకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వరికుప్పల ముత్యాలు, డివైఎఫ్ఐ మండల నాయకులు నరేష్, యాట వంశీ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం



**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**
వెట్టి చాకిరీ విముక్తి కోసం, భూమి కోసం, బువ్వ కోసం, ఆత్మగౌరవం కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాది రెడ్డి పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం రావి నారాయణ రెడ్డి ఫేజ్-3 భూ పోరాట కేంద్రంలో, సిపిఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అజ్మీర హరిసింగ్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆందోజు రవీంద్ర చారి, "విసునూరు గ్రామానికి చెందిన చిట్యాల ఐలమ్మ సామాన్య మహిళగా కూలీ పనులు చేస్తూనే, గ్రామంలో జరుగుతున్న దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా తుపాకి బట్టి సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. నిజాం బంటు అయినా రామచంద్రరెడ్డి దోపిడీకి, అరాచకాలకు వ్యతిరేకంగా రైతులను, మహిళలను సమీకరించి రైతాంగ పోరాటంలో భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో మెట్టు మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, వేణుగోపాల చారి, కాటి అరుణ, పొట్టి నవనీత, దాసరి ప్రసాద్, సైదులు ముదిరాజ్, దౌల రాములు, కారంపొడి నర్సింహ, గణేష్, పేరాల గోపి, బిచ్చు నాయక్, వీరేష్, సుధాకర్, పాండు, సైదమ్మ, నీలా, రాములు, రవళి, యాదగిరి, బాల్ రెడ్డి, కాసి, సకాలి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**
తెలంగాణ వీరమాత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చింతలకుంటలోని ఆమె విగ్రహానికి హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "వంగి దండాలు పెట్టే రోజుల్లో సింహంలా గర్జించి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపిన వీరవనిత చాకలి ఐలమ్మ. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం దొరలను ఎదిరించి పోరాడిన ఆమె ధైర్యసాహసాలు అందరికీ శాశ్వత ప్రేరణ" అని అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, నాయకులు సూర్య నాయక్, ఎర్ర శ్రీకాంత్ కురుమతో పాటు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## బోడుప్పల్‌లో చిల్డ్రన్స్ పార్కు ప్రారంభం

**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో 100 రోజుల ప్రణాళిక అమలులో భాగముగా పిల్లలు ఆటలు ఆడుకొనుట కొరకు పలు పార్క్ లను చిల్డ్రన్స్ పార్కులుగా అభివృద్ధి చేశారు. అభి వృద్ధి చేసిన పార్కులను బుధవారం ప్రత్యేక అధికారి ఎస్. పంకజ , కమీషనర్ ఎ. శైలజా గారి తో కలసి 03 పార్కులను ప్రారంభించారు. పార్కులలో మొదటగా హేమ నగర్ , రాజశేఖర్ కాలనీ చివరగా మణికంఠ కాలనీ లో ప్రారంభించారు . ఈ కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు తోటకూర వజ్రెష్ యాదవ్ , కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు పోగుల నరసింహ రెడ్డి, బొమ్మకు సుగుణ బాలయ్య, సుమన్ భూఖ్య, సీసా వెంకటేష్ గౌడ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాకేష్ , మేనేజర్ ప్రవీణ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస రెడ్డి, సంగీత, వార్డ్ ఆఫీసర్స్, వర్క్ ఇన్స్పెక్టర్స్,సూపెర్వైసర్స్, సిబ్బంది, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా మంద సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు, ఘట్కేసర్ మాజీ జెడ్పిటిసి మంద సంజీవ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మైనారిటి నాయకులు అబ్దుల్ అలీం, మొహమ్మద్ తాజుద్దీన్, అలీ, పాషా, ఖలీల్, వహీద్, అబ్దుల్ హమీద్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ మంద సంజీవ రెడ్డి ఎప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడే నాయకుడని బోడుప్పల్ ,పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా శ్రీమతి రంగు రజిని



**జనగాం, విశాలభారతి:**
జనగామ జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ ఉమ్మడి నల్గొండ,వరంగల్, ఖమ్మం నియోజకవర్గ ఉపాధ్యాయ ఎంఎల్ సి శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి, జనగామ జిల్లా కలెక్టర్ శ్రీ షేక్ రిజ్వాన్ భాష, జనగామ జిల్లా విద్యాధికారి & అడిషనల్ కలెక్టర్ శ్రీ పింకేష్ కుమార్ గారి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డ్ అందుకుంటున్న లింగాల గణపురం మండలం నాగారం ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీమతి రంగు రజనీ అందుకని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాకు ఈ అవార్డు ఇచ్చినందుకు ఉపాధ్యాయులందరికీ ఎంతో ప్రోత్సాహంగా ఉంది.. ఈ సందర్భంగా ప్రోత్సాహం కలిగించినందుకు అధికారుల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

## నిలువెత్తు మానవత్వమే సినారె సాహితీ సంతకం



**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
తెలుగు సాహిత్యంలో ఒక నిలువెత్తు మానవత్వపు సంతకమే సినారే సాహిత్యమని హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. విశ్వనాథ కళాపీఠం, సిటీకళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సిటీకళాలలో ఒక రోజు 'జ్ఞానపీఠ పురస్కార గ్రహీతల సాహిత్య సదస్సు' జరిగింది. ఈ సదస్సులో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు డా.సి.నారాయణరెడ్డి జీవితం, సాహిత్యం గురించి మాట్లాడారు. అధ్యాపకుడు,, కవి, పరిపాలనాదక్షుడు అయిన సినారెది తెలుగు సాహిత్య చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమనీ, ఆయన రచించిన 'విశ్వంభర'కు జ్ఞానపీఠ్ పురస్కారం వచ్చిందని, అది సృష్టి ఆవిర్భావం నుంచి మానవుని అన్వేషణ అంతా శాస్త్రీయంగా వర్ణించిన కావ్యమని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సోదాహరణంగా వివరించారు. ఐదు భాగాలుగా ఉన్న ఆ కావ్యంలో ప్రకృతిలోని పంచభూతాలను, మానవునిలోని పంచేంద్రియాల స్పందనను సమన్వయించిన ఒక అన్వేషణను తెలుపుతుందని వివరించారు.

సుమారు ఎనభై ఏడేళ్ళ పాటు జీవించిన సినారె తన ప్రతి పుట్టినరోజుకీ ఒక పుస్తకం ఆవిష్కరించే వారనీ, ఆయన అరవై రచనలు పద్దెనిమిది సంపుటాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయన కవిత్వంలో తెలుగు తనం, మానవత్వం, అభివ్యక్తి వైవిధ్యం నిండుఉంటాయని ఆచార్య దార్ల పేర్కొన్నారు.

విశ్వనాథ సత్యనారాయణ గారి గురించి తెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్. లక్ష్మణచక్రవర్తి, రావూరి భరద్వాజ గురించి డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య ఎన్. రజని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధానవక్తలను ఘనంగా సత్కరించారు.




## ఇజ్రాయిల్ దిష్టిబొమ్మ దగ్ధం

**మహబూబాబాద్, విశాలభారతి:**
మహబూబాబాద్ పట్టణ అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ ఆర్థికమంత్రి బెజలెల్ స్మోట్రిచ్ భారత్ పర్యటనను తీవ్రంగా నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం జరిగింది. జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ స్మోట్రిచ్ పచ్చి మితవాద జాత్యాహంకారవాది అని, గాజా ప్రజలపై జరుగుతున్న రక్తపాతం మధ్య అతనిని భారత్ ఆహ్వానించడం మోడీ ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. పాలస్తీనా పసిబిడ్డలను, మహిళలను హతమారుస్తున్న ఇజ్రాయిల్‌ను ఖండించే బదులు పెట్టుబడి ఒప్పందాల కోసం చర్చలు జరపడం అమానవీయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌ను విలీనం చేయాలనే ప్రతిపాదనకు స్మోట్రిచ్ ప్రధాన శిల్పి అని, ఇలాంటి వ్యక్తిని గౌరవించడం భారత ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. వెంటనే గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ అంగీకరించే వరకు భారతదేశం అన్ని సైనిక, ఆర్థిక సంబంధాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, గుగులోత్ సక్రు, చింతా వెంకన్న, బట్టు చైతన్య, ప్రజా సంఘాల నేతలు ఏపూరి వీరభద్రం, గౌని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి ఐలమ్మ మనందరికీ స్ఫూర్తి



**తొర్రూరు, విశాలభారతి:**
భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని తొర్రూరు మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు వీరనారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ నాటి పరిస్థితుల్లో దేశ్ముఖ్ ను ఎదిరించి భూమి నాది, పండించిన పంట నాది అని పోరాడిన వీరనారి ఐలమ్మ అని తెలిపారు. కౌలుకు తీసుకొని పంట సాగు చేసిన సమయంలో దేశ్ముఖ్, జాగిర్దారులను ఎదురించి ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు. సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాటపటిమ స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకట చారి,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల సోమయ్య, యూత్ కాంగ్రెస్ఎఅధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తాళ్ల పెళ్లి బిక్షం గౌడ్, భాస్కర్ రెడ్డి,అలువాల సోమయ్య, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండారు శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

**మునుగోడు, విశాలభారతి:**
మండల కేంద్రంలోని రామక్కప్పాపురం గ్రామానికి చెందిన బండారు శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన పందుల లింగస్వామి ఈ కార్యక్రమంలో బండారు కృష్ణ పందుల అశోక్ మెట్టు శంకర్ దుబ్బ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్టీ ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రుల దృష్టికి ప్రతినిధులు



**మహబూబాబాద్, విశాలభారతి:**
ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల (CRT) సమస్యల పరిష్కారం కోసం ప్రతినిధులు బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్‌లో మంత్రివర్గాన్ని కలిశారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీమతి శీతక్క ని, సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను వేర్వేరుగా కలిసి తమ సమస్యలను వివరించారు. జీతాలు ఆలస్యంగా రావడం, కనీస వేతనాలు కూడా లభించకపోవడం, సీనియార్టీ లెక్కలో పరిగణించకపోవడం, స్థిరపరచకపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు. ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి సేవలు అందిస్తున్నా, ప్రభుత్వమే వారిని నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను సమగ్రంగా విని స్పందించిన మంత్రులు త్వరలోనే అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుండి వచ్చిన CRT ఉపాధ్యాయ ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
11.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## తెలంగాణ విమోచన దినోత్సవంపై చర్చా సమావేశం

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**



తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి 25 వర కు జరగనున్న కార్యక్రమాలపై చర్చించేందుకు భారతీయ జనతా పార్టీ రంగా రెడ్డి అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా హాజరైన నూతనంగా ఎన్నికైన బీజేపీ ప్రధాన కార్యద ర్శి తుళ్ళ వీరేందర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్యలను హయత్‌న గర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ లోని హైదర్‌గూడలోని ఐలమ్మ విగ్రహానికి రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. అనంతరం, రాజేంద్రనగర్ మున్సిపల్ నిధులతో నిర్మించిన నూతన రజక భవనాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారి తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రజక సంఘం సభ్యులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

- గోదావరి వారి విందు మర్యాద రెస్టారెంట్ ప్రారంభం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎప్పుడు గాంధీ

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
యువత ఉద్యోగుల వైపు చూడకుండా స్వయంకృత ఎదగాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే,పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. బుధవారం మాదాపూర్ లోని గుట్టల బేగంపేట్ లో నిర్వాహకులు ఉండ్రు సత్య వరప్రసాద్, బొడిగే విక్రమ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ కష్టమర్ల హాజర విమానాలు చూడకుండా ఏ వ్యాపారమైన రాణిస్తుందని తెలిపారు. తెలంగాణలోని ఆంధ్ర స్టైల్ రుచులను పరిచయం చేసే గోదావరి పులావ్, ఆంధ్రా బిర్యానీ, చైనీస్ ఫోర్ 4 ఏ ఎమ్ బిర్యాని లతో భోజన ప్రియులను ఆకర్షించే రుచి కరమైన వంటలతో కస్టమర్లకు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణలో ఆంధ్ర స్టైల్ రుచులు అందించే మా గోదావరి విందు మర్యాద ను సందర్శించి రుచికరమైన ఆహారంను ఆరగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గుడ్ల శ్రీనివాస్ యాదవ్, నూకల ప్రేమ్ యాదవ్, హరి తదితరులు పాల్గొన్నారు.




## భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం

**వలిగొండ, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్, మాధకద్రవ్యాల నిర్మూలన కోసం భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ,"దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలకూ వెనుకాడని భగత్ సింగ్ స్ఫూర్తితో యువత మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ముందుకు రావాలి. డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలు అతి తక్కువ సమయంలో యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. వ్యక్తులు మాత్రమే కాదు కుటుంబాలు, సమాజమే దెబ్బతింటుంది. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఇటీవల చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో కోట్ల విలువ చేసే డ్రగ్స్, కెమికల్స్ పట్టుబడటం సిగ్గుచేటు అని, ఫార్మా, కెమికల్ పరిశ్రమల పేరుతో డ్రగ్స్ దందా చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, అనుమతి లేని కంపెనీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



## రామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం 24 లక్షలు

**కీసర,విశాలభారతి:**
బుధవారం కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయం హుండీనీ లేకించిన ఆలయ అధికారులు. ఈ సంధర్భంగా ఆలయ ఈ ఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం నుండి కీసర గుట్ట ఆలయ హుండీ నీ లెక్కించడం జరిగింది అని అన్నారు. మహా శివరాత్రి ముగిసిన అనంతరం ఏప్రిల్ మాసం నుండి సెప్టెంబర్ మాసం వరకు వచ్చిన ఆదాయం 23 లక్షల 67 వేల రూపాయలు అని ఆలయ ఈ ఓ సుధాకర్ రెడ్డి తెలిపారు. అలాగే అన్నదానం హుండీ 68 వేల రూపాయలు వచ్చింది మొత్తం 24 లక్షల రూపాయల ఆదాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ,ట్రస్టు బోర్డు సభ్యులు,మొరుగు ముత్యాలు,నల్ల మధుసూదన్ రెడ్డి,జూపల్లి సాయిలు,దుర్గా ప్రసాద్ ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ

**వలిగొండ, విశాలభారతి:**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దళిత, బహుజన ఉద్యమాలకు చిరస్మరణీయ ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు అర్పించి సిపిఐ నేతలు ఆవెంకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, పట్టణ కార్యదర్శి సల్వాదిరి రవీందర్ మాట్లాడుతూ %-% "నైజాం అండతో రెచ్చిపోయిన భూస్వాములు, దొరలు, దేశ్‌ముఖులు, రాజకర్ల దౌర్జన్యాలను ఎదురించి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటికీ మనకు మార్గదర్శకం" అని అన్నారు. "మతవాదులు చరిత్రకు రంగు పూయాలనే ప్రయత్నం చేస్తున్న ఈ రోజుల్లో ఐలమ్మ పోరాట వారసత్వాన్ని కాపాడుకోవాలి. భవిష్యత్ తరాలకు ఆమె చరిత్రను అందించాలి'' అని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల సమితి నాయకులు, మహిళా కార్యకర్తలు, స్థానిక



## విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**మహబూబాబాద్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ మరియు బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది వేల ఐదువందల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలుగా ఉన్నాయని, పట్టించుకోవాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి మొద్దు నిద్రలో ఉన్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇదేనా అని ప్రశ్నించారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన రియంబర్స్మెంట్ పథకాన్ని నేడు అదే కాంగ్రెస్ ఆ ప్రభుత్వం నీరుగార్చే విధానాలకు పాల్పడడం – సిగ్గుచేటని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్ధత వల్ల వందలాది మంది పేద విద్యార్థులు ఎంసెట్ లో వివిధ – ఇంజనీరింగ్ కళాశాలలలో సీట్లు సాధించి పెండింగ్ – స్కాలర్షిప్ సమస్య కారణంగా సకాలంలో ఆ ఇంజనీరింగ్ కళాశాలలలో తమ సర్టిఫికెట్లు సబ్మిట్ చేయకపోవడం వల్ల వారి సీట్లను కోల్పోయారని అవేదన వ్యక్తం చేశారు. మరోవైపు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం మీద ఆధారపడి రాష్ట్రంలో వివిధ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రావాల్సిన డబ్బులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులపై అదనపు భారం పడుతుం ఒదని తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అందాల పోటీలకు కోట్లాది రూపాయలను దుబారాగా ఖర్చుపెట్టిన 'ప్రభుత్వానికి పేద విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడానికి డబ్బులు లేవా అని అగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవీన్ , సిద్ధు, ప్రకాష్, మహేందర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్

## సారాయి రవాణా ఆటో పట్టివేత



- 600 కిలోల బెల్లం, 50 కేజీల పటిక, ఐదు లీటర్ల నాటు సారాయి స్వాధీనం
- చిన్న కిష్టపురం వ్యక్తిపై కేసు నమోదు - ఎక్సైజ్ సిబ్బంది దాడి

**మహబూబాబాద్, విశాలభారతి:**
మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గార్ల మండలం ముల్కనూరు గ్రామ శివారులో అక్రమ సారాయి తయారీకి ఉపయోగించే బెల్లం మరియు పటిక రవాణా జరుగుతుండగా ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి పట్టివేశారు. చిన్న కిష్టపురం గ్రామానికి చెందిన భూక్య కుమార్‌ను అదుపులోకి తీసుకొని, ఆయన వాడుతున్న ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో మొత్తం 600 కిలోల బెల్లం, 50 కేజీల పటిక, ఐదు లీటర్ల నాటు సారాయిను అధికారులు సీజ్ చేశారు. ఈ చర్యలో ఎక్సైజ్ సీఐ జి. చిరంజీవి ఆధ్వర్యంలో ఎస్సై అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు మధు, రవి, రాజు, వెంకటనర్సయ్య, భవాని పాల్గొన్నారు. స్థానికంగా అక్రమ సారాయి వ్యాప్తిని అరికట్టే క్రమంలో జరుగుతున్న తనిఖీల్లో భాగంగానే ఈ దాడి చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భూక్య కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎక్సైజ్ విభాగం ప్రకటించింది.

## పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఈరోజు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. సామాజిక సమానత్వం కోసం, స్వాతంత్ర్య సమరంలో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఇలమ్మ స్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆమె త్యాగాలు ఈ తరం యువతకు ప్రేరణగా నిలుస్తాయని. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాట స్ఫూర్తిని చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు మైలర్ దేవ్ పల్లి లోని శివాజీ విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ గారికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , వేణు రజక , ఎడ్లపాడు సూర్యం గుమ్మడి కుమార్ , ఉప్పల్ శ్రీను , కొంపల్లి జగదీష్ , సునీల్ , శేఖర్ , శ్రీకాంత్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి ఎడ్లకాడి అనిల్ , మహేందర్ ముదిరాజ్ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## తెలంగాణ ధీరవనిత చాకలి ఐలమ్మ

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
భూమికోసం,భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడైన యోధురాలు చాకలి ఐలమ్మ అని సిపిఎం రంగారెడ్డి జిల్లా నాయకులు కొంగరి కృష్ణ అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కొంగరి కృష్ణ జగదీష్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, కొంగు నడుము చుట్టి,చేత కొడవలి పట్టి, దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ తన ఇంట్లో వేట్టి చాకిరికి రాకుండా వ్యవసాయం చేస్తుందా అనీ దొర దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి ఐలమ్మ మీద కోపంతో తన అనుచరులను పంపించి తన పంటను కొల్లగొట్టాలని చూశారని అప్పుడు ఐలమ్మ కమ్యూనిస్టుల సహాయంతో వారిని తరిమికొట్టారని గుర్తు చేశారు. ఇదే తెలంగాణ సాయుధ పోరాటానికి నాందిగా మారిందని ఎందరికో ప్రేరణగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనెల ఎగిసి వ దే లా చేసిందన్నారు. నీ బాంచన్ దొరకాళ్లు మొక్కుతా అన్న బలహీనుల చేత బందుకు పట్టించిన చాకలి ఐలమ్మ 1985 లో మరణించడం ఉద్యమాలకు తీరంలోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ డెవలప్మెంట్ నాయకులు దేవులపల్లి శ్రీనివాస్ మల్లేష్ గౌడ్ బాలేష్ డి సాయి బస్తీ దౌఖాన డాక్టర్ మీనా యుటిఎఫ్ నాయకులు జగన్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాణిక్యం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**తొర్రూర్, విశాలభారతి:**
సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని లయన్స్ 320 ఎఫ్ జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య అన్నారు. స్థానిక లయన్స్ భవన్ లో తొర్రూరు టీచర్స్ 6వ ఇన్ స్టా లేషన్, గురుపూజోత్సవం సందర్భంగా టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన మంగళవారం రాత్రి 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా మొదటి ఉప జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి,పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి,తమ్మెర లక్ష్మీనరసింహారావు లతో కలిసి ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా గత సంవత్సరం నుండి చింతల సురేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి, వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, స్టడీ మెటీరియల్స్, పరీక్షా సామగ్రి అందించి, అన్న ప్రసాదన్న వితరణ, నిరుపేద మహిళలకు చీరల పంపిణీ, మౌలిక వసతుల కల్పించి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం టీచర్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా లయన్ ఎద్దు వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారిగా తోట రమేష్ లు బాధ్యతలు స్వీకరించారు. నూతన అధ్యక్షుడు ఎద్దు వెంకన్న మాట్లాడుతూ అవసరార్థులకు అనాధలకు సహాయ సహకారాలు అందించడమే లయ నిజం ఉద్దేశమన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహాయం అందించడంలో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర, దంతాలపల్లి ఎంఈఓలు ముదారపు శ్రీనివాస్, శ్రీదేవి, జిల్లా లయన్ లీడర్స్ ప్రకాశం, రమణారెడ్డి, వెంకటరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రేగూరి వెంకన్న, రీజియన్ చైర్మన్ దామెర సరేష్, చిదిరాల నవీన్, డాక్టర్ నాగవాణి, వివిధ క్లబ్ ల అధ్యక్షులు సూర్నం రామ నర్సయ్య,తుమ్మూరు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మకి ఘన నివాళులు

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**
చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ ఇందిరా గార్డెన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నివాళుల కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎరుపుల నర్సింహ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ, రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిలించిన వీరనారి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటికీ ప్రజలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. బీజేపీ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.